అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి : 04 సంచిక : 508 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 03- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/



## కళలకు ప్రోత్సాహం

- నంది అవార్డులకు గద్దర్ పేరు
- అవార్డులను ఉగాది పండుగ నుంచి ఇస్తాం
- నాటక పోటీలు నిర్వహించిన కళాకారులకు అవార్డులు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఘనంగా భక్త రామదాస్ ఆరాధనోత్సవాలు

హైదరాబాద్ : కళలను ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దశాబ్ద కాలంగా గత ప్రభుత్వం కళాకారులకు నంది అవార్డులు ఇవ్వలేదని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం రాగానే సినిమా కళాకారులను ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.. 2లో



సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రత్యర్థి పార్టీలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీలు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నాయంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.

## ఏదైన చేయాలని మోది అనుకున్నా... కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు

వనపర్తి, మార్చి 2: ఎస్ఎల్‌బీసీలో 8 మంది ప్రాణాలు పోవడానికి కేసీఆరే కారణం అని అన్నారు. పదేళ్ల పాలమూరు వలసల గురించి కేసీఆర్ ఆలోచించారా అని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదని సీఎం నిలదీశారు. 2లో



## స్మగర్లు, దేశద్రోహులను సినిమాల్లో హీరోలుగా చూపిస్తున్నారు: వెంకయ్యనాయుడు

- హైదరాబాదులో నటి, నిర్మాత కృష్ణవేణి సంస్మరణ సభ
- హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- హీరోల పాత్రలపై దర్శకులు తీరు మార్చుకోవాలని హితవు
- చెడ్డ పనులను ఎప్పుడూ గొప్పగా చూపించకూడదని సూచన

దేశంలో సినీ రంగం పోకడలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. 2లో



## కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం : కేటీఆర్

రాజన్న సిరిసిల్ల : కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా కేటీఆర్ దేవునిగుట్ట తండాలో రైతులను కలిశారు. ఈ సందర్భంగా సాగునీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతులు వివరించారు. 2లో

## సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు మీకు పట్టవా..!
### సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ

హైదరాబాద్ : సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు మీకు పట్టవా..? అని ప్రశ్నిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. 2లో





## నా నమ్మకాలు నావి.. ఎక్కడికైనా వెళ్తా: డీకే

బెంగళూరు: ఇషా ఫౌండేషన్ నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొనడాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమర్థించుకున్నారు. అందర్నీ కలుపుకొని వెళ్లేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని చెప్పారు. 2లో



## తన మేనల్లుడిని పార్టీ బాధ్యతల నుండి తొలగించిన మాయావతి


హైదరాబాద్: బీఎస్పీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. పార్టీలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా అధినేత్రి మాయావతి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను బీఎస్పీలోని అన్ని పదవుల నుంచి తొలగించారు. అంతేకాదు సోదరుడు ఆనంద్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. బీఎస్పీ జాతీయ కోఆర్డినేటర్‌గా ఆనంద్ నియమిస్తూ మాయావతి ప్రకటించారు. ఆకాష్ తండ్రినే ఆనంద్. ప్రస్తుతం ఆయన పార్టీ ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. ఆనంద్‌తోపాటు ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ రామ్‌జీ గౌతమ్‌ను కొత్త జాతీయ స్థాయి సమన్వయకర్తలుగా నియమించారు.



### ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకుడికి
## కేసీఆర్ ఆర్థికసాయం

ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకుడు డోకుపర్తి సుబ్బారావుకి పార్టీ అధినేత కేసీఆర్ ఆర్థిక సాయం అందజేశారు. కొంతకాలంగా సుబ్బారావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కేసీఆర్.. ఆయన్ను ఎర్రవల్లిలోని తన నివాసానికి ఆహ్వానించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వివరంగా అడిగి తెలుసుకున్నారు. 2లో

## భద్రాద్రి ఎయిర్‌పోర్టుపై కూడా నిర్ణయం తీసుకుంటాం: రామ్మోహన్



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేస్తే ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు క్లియరెన్స్ తన హయాంలో రావడం సంతోషకరంగా ఉందన్నారు. భద్రాద్రి ఎయిర్‌పోర్టు విషయంలో కొత్త స్థలం ఫీజిబులిటీని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.


## ప్రజా ప్రభుత్వంలోనే కళలకు అధిక ప్రోత్సాహం - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ : కళలను ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దశాబ్ద కాలంగా గత ప్రభుత్వం కళాకారులకు నంది అవార్డులు ఇవ్వలేదని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం రాగానే సినిమా కళాకారులను ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు..హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నేడు నిర్వహించిన భక్త రామదాసు జయంతి వేడుకలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ,ఈ క్రమంలోనే నంది అవార్డులకు గద్దర్ పేరు పెట్టామని.. ఈ వార్డులను ఉగాది పండుగ నుంచి ఇవ్వబోతున్నట్లు స్పష్టం చేశారు.నాటక పోటీలను నిర్వహించి కళాకారులకు అవార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు.సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ అలేఖ్య పుంజాల మాట్లాడుతూ , తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నట్లుగానే ఆధ్యాత్మికంగా కూడా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. సీఎం సూచనల మేరకు భక్త రామదాసు 392వ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మరోవైపు ఈ భక్త రామదాసు జయంతి ఉత్సవాల కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 26 సంగీత గాన బృందాలు తమ పేర్లను నమోదు చేసుకోవడంతో పాటు 600 మందికి పైగా సంగీత కళాకారులు పాల్గొన్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

## నా నమ్మకాలు నావి..ఎక్కడికైనా వెళ్తా: డీకే



బెంగళూరు: ఇషా ఫౌండేషన్ నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొనడాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమర్థించుకున్నారు. అందర్నీ కలుపుకొని వెళ్లేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని చెప్పారు. అన్ని మతాలు, కులాలను తాను విశ్వసిస్తానని, సమాజంలోని ప్రతి ఒక్కరినీ కలుపుకొని వెళ్లాలన్నదే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని తెలిపారు. "నాకు ఎలాంటి తేడాలు లేవు. కొందరికి అది నచ్చవచ్చు, మరికొందరికి నచ్చకపోవచ్చు" అంటూ డీకే సూటిగా సమాధానం ఇచ్చారు.

కర్ణాటకతో సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు అనుబంధం ఉందని, కావేరీ జలాల అంశంలోనూ ఆయన ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందని డీకే తెలిపారు. "సద్గురు కర్ణాటకకు చెందిన వారు. కావేరీ జలాల కోసం పోరాడారు. ఆయన వ్యక్తిగతంగా నన్ను ఆహ్వానించారు. ఆయనకు ఎందరో అభిమానగణం ఉన్నారు. వివిధ పార్టీలకు చెందిన అనేక మంది ఎమ్మెల్యేలు, నేతలు కూడా హాజరయ్యారు. నాకున్న వ్యక్తిగత నమ్మకం కారణంగానే నేను కూడా వెళ్లాను" అని డీకే వివరణ ఇచ్చారు.

గతంలో తనపై వచ్చిన విమర్శలను డీకే ప్రస్తావిస్తూ, తన నియోజకవర్గంలో 100 అడుగుల జీసస్ విగ్రహాన్ని స్థానికులు గతంలో ఏర్పాటు చేశారని, అది జరిగినప్పుడు బీజేపీ నేతలు తనను 'ఏసుకుమార' అంటూ సంబోధించారని చెప్పారు. ఇషా పౌండేషన్ కార్యక్రమంలో పాల్గొనడం తన వ్యక్తిగత నమ్మకానికి సంబంధించిన విషయమని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే ప్రతి ఒక్కరికీ సమాధానం ఇవ్వాల్సిన పని తనకు లేదని అన్నారు. తన చర్యను బీజేపీనో, ఇంకెవరో స్వాగతించాలని తాను కోరుకోవడం లేదన్నారు. మీడియా కూడా దీనిపై చర్చించాల్సిన పని లేదని, ఇది పూర్తిగా తన వ్యక్తిగత నమ్మకానికి సంబంధించిన విషయమని వివరించారు. సద్గురు స్వయంగా మైసూరుకు చెందిన వ్యక్తి కావడంతో పాటు ఈ ఈవెంట్‌కు రావాలని ఆయన తనను వ్యక్తిగతంగా కోరారని చెప్పారు.

"నా నియోజకవర్గంలో ఎస్సీలు, ఎస్టీల మెజారిటీ ఉంది. నియోజకవర్గంలోని 99 శాతం బ్రాహ్మణుల ఓట్లు నాకు పడ్డాయి. బ్రాహ్మణుల ఓట్లన్నీ బీజేపీకి పడ్డాయని చెప్పగలమా? నేను ఎన్నడూ కుల, మత రాజకీయాలు చేయలేదు. సిద్ధాంతాలతో కూడిన రాజకీయాలకే నేను ఎప్పుడూ కట్టుబడి ఉంటాను" అని డీకే చెప్పారు. బీజేపీకి తాను దగ్గరవుతున్నానంటూ కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన కొట్టివేశారు. తాను కాంగ్రెస్‌లోనే పుట్టానని స్పష్టం చేశారు.

# సమస్యంతా కిషన్ రెడ్డితోనే..

### సీఎం సంచలన ఆరోపణలు..

వనపర్తి, మార్చి 2: సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రత్యర్థి పార్టీలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీలు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నాయంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎస్ఎల్‌బీసీలో 8 మంది ప్రాణాలు పోవడానికి కేసీఆరే కారణం అని అన్నారు. పదేళ్ల పాలమూరు వలసల గురించి కేసీఆర్ ఆలోచించారా అని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదని సీఎం నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ నేతలు దోచుకున్నారని ఆరోపించారు. పాలమూరు ద్రోహి కేసీఆర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఇదే సమయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. తెలంగాణలో ప్రధాని మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తెలంగాణలో ఇచ్చింది రెండు ఉద్యోగాలేనని.. ఒకటి కిషన్ రెడ్డిది.. రెండోది బండి సంజయ్‌కి అని సీఎం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏడాది కాకుండానే తమను దిగిపోమ్మంటున్నారని..



పాలమూరు బిడ్డ సీఎం అయితే ఓర్వలేకపోతున్నారంటూ విమర్శలు గుప్పించారు.

వరంగల్ ఎయిర్‌పోర్టును తాతమే తెచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారని.. ప్రాజెక్టు వస్తే మోదీ ఖాతాలోకి.. రాకపోతే రేవంత్ రెడ్డి ఖాతాలోనా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సికింద్రాబాద్‌లో వరద బాధితులకు కిషన్ రెడ్డి ఏం చేశారని సీఎం నిలదీశారు. తన కంటే చిన్నోడు రాష్ట్రానికి సీఎం కావడం కడుపు మంటగా ఉందా.. అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి తన కాళ్లలో కట్టెలు పెట్టే పని చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో మెట్రో, ఆర్ఆర్ఆర్ విస్తరణను అడ్డుకున్నది కిషన్ రేడ్డే అని మరోసారి ఆరోపించారు సీఎం. ఎంపీలందరితో కలిసి ప్రధాని మోదీ వద్దకు వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.'కిషన్ రెడ్డి.. మీ దగ్గర మోదీ, ఈడీ, సీబీఐ ఉండొచ్చు. ఎంతకాలం దర్యాప్తు సంస్థల పేరుతో బెదిరింపులకు పాల్పడుతారు. మేం భయపడం.' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తానే కిషన్ రెడ్డి ఇంటికి వెళ్లానని.. రాష్ట్రానికి ఇవి కావాలని అడిగినట్లు సీఎం చెప్పారు. కిషన్ రెడ్డికి మూసి పరివాహక ప్రాంత ప్రజలు ఓటు వేయలేదా అని సీఎం ప్రశ్నించారు. 'పాపం ప్రధాని మోదీకి మనకు ఏదో ఒకటి చేయాలనే ఆలోచనలోనే ఉన్నారు. ప్రధాని మోదీకి చేయాలని ఉన్నా.. కిషన్ రెడ్డి సైంధవుడిలా అడ్డు పడుతున్నారు.' అంటూ కేంద్ర మంత్రిపై సీఎం తీవ్ర ఆరోపణలు చేశారు. కిషన్ రెడ్డి తన రహస్య మిత్రుడు కేసీఆర్ దిగిపోయాడనే బాధలో ఉన్నాడని.. తెలంగాణకు సమస్య మోదీతో కాదని.. కిషన్ రెడ్డితోనే అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్.

## ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకుడికి కేసీఆర్ ఆర్థికసాయం

ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకుడు దోకుపర్తి సుబ్బారావుకి పార్టీ అధినేత కేసీఆర్ ఆర్థిక సాయం అందజేశారు. కొంతకాలంగా సుబ్బారావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కేసీఆర్.. ఆయన్ను ఎర్రవల్లిలోని తన నివాసానికి ఆహ్వానించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 లక్షల చెక్కును అందజేశారు.

ఖమ్మం జిల్లాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం టౌన్ మాజీ



బీఆర్ఎస్ అధ్యక్షుడు అయిన సుబ్బారావు.. కేసీఆర్‌కు వీరవిధేయుడిగా ఉన్నారు. సోషల్‌మీడియా వేదికగా కేసీఆర్ సందేశ్ పేరిట పార్టీ కార్యకలాపాలను ఆయన ప్రజల్లోకి తీసుకెళు న్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యానికి గురయ్యారు. ఈ క్రమంలోనే ఆయన్ను ఎర్రవల్లికి ఆహ్వానించి ఆయన వివరాలను తెలుసుకున్నారు. ఆర్థిక సాయం అందజేశారు. కాగా, ఆపదలో ఉన్న తనను ఆదుకున్న పార్టీ అధినేత కేసీఆర్‌కు సుబ్బారావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్మగర్లు, దేశద్రోహులను సినిమాల్లో హీరోలుగా చూపిస్తున్నారు: వెంకయ్యనాయుడు

హైదరాబాదులో నటి, నిర్మాత కృష్ణవేణి సంస్మరణ సభ
హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు
హీరోల పాత్రలపై దర్శకులు తీరు మార్చుకోవాలని హితవు
చెడ్డ పనులను ఎప్పుడూ గొప్పగా చూపించకూడదని సూచన

దేశంలో సినీ రంగం పోకడలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. సినిమాల్లో హీరో పాత్రల తీరుపై దర్శకులు పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఒకప్పుడు సినిమాల ద్వారా ప్రజలకు మంచి సందేశం వెళ్లేదని... ఇప్పుడు స్మగ్లర్లు, దేశ ద్రోహులు, సమాజంలో తప్పుడు విధానాలు పాటించేవాళ్లతో హీరో పాత్రలకు రూపకల్పన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని, దీనివల్ల ఎలాంటి సందేశం వెళుతుందో దర్శకులు ఒకసారి ఆలోచించాలని అన్నారు.

చెడ్డ పనులను ఎప్పుడూ గొప్పగా చూపించకూడదని, దీని ప్రభావం పిల్లలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సినిమా రంగం బాధ్యతాయుతమైన మాధ్యమంగా ఉండాలని వెంకయ్యనాయుడు అభిలషించారు.

ఇటీవల కన్నుమూసిన తెలుగు చిత్ర పరిశ్రమ తొలి తరం నటి, నిర్మాత కృష్ణవేణి సంస్మరణ సభ నేడు హైదరాబాదులో ఫిలింనగర్ కల్చరల్ క్లబ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా వెంకయ్యనాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు.

## సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు మీకు పట్టవా..! సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ

హరీశ్‌రావు లేఖ సారాంశం..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూనె గింజల ఉత్పత్తిని పెంచడానికి రైతులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడం జరిగింది. సమయానికి రైతుబంధుతో పాటు సబ్సిడీలు అందజేసి నూనె గింజల పంటలను సాగు చేసేలా ప్రోత్సాహం కల్పించాము. సాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాము. నాటి ప్రణాళికా బద్ధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున నూనె పంటలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పొద్దుతిరుగుడు(సన్ ఫ్లవర్) పంట కోతకు వచ్చింది. సన్ ఫ్లవర్ గింజలను విక్రయించడానికి ఇప్పటిదాకా రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉంది. దీనివల్ల రైతులు రూ. 5,500 నుండి రూ. 6000 వరకు దళారులకు క్వింటాల్ చొప్పున విక్రయిస్తున్న పరిస్థితి దాపురించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాఫెడ్ ద్వారా సన్ ఫ్లవర్ నూనె గింజలకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేశాము. ఈసారి కూడా రూ. 7280 మద్దతు ధరను నాఫెడ్ ప్రకటించింది. కానీ ఇప్పటిదాకా కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దళారులకు విక్రయించడం వల్ల క్వింటాల్‌కు రూ. 1000 నుండి రూ. 2000 వరకు నష్టాన్ని చవిచూడాల్సిన దుస్థితి రైతులకు కలిగింది. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతుల పక్షాన నేను డిమాండ్ చేస్తున్నాను. మీ అలసత్వం కారణంగా తెలంగాణ వ్యవసాయం తిరోగమన దిశలో పయనిస్తున్నది. నూనె పంటలు వేయాలంటేనే రైతులు ఆందోళన చెందే పరిస్థితులను మీరు కల్పిస్తున్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరవండి.. క్షేత్రస్థాయిలో సన్‌ఫ్లవర్ గింజలు పండించిన రైతుల కష్టాలను తొంగి చూడండి. రేపటి నుండే రాష్ట్రమంతటా సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా ఆదేశించండి. ఎన్నికల కోడ్‌తో రైతుల కష్టాలకు ముడి పెట్టకుండా ఒక ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు.

## కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం : కేటీఆర్

రాజన్న సిరిసిల్ల : కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా కేటీఆర్ దేవునిగుట్ట తండాలో రైతులను కలిశారు. ఈ సందర్భంగా సాగునీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతులు వివరించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకువచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే దేవునిగుట్ట తండాలోని రైతులు వ్యవసాయం చేసేవారు. కేసీఆర్ మీద ఉన్న కోపం, ద్వేషంతో మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించడంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి. సిరిసిల్ల ప్రాంతంలోని చాలామంది రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వరం నీళ్లు రాక తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లోనూ వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని కేటీఆర్ పేర్కొన్నారు.ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వవచ్చు. కేసీఆర్



ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు మందు వేసవిలో ఎర్రటి ఎండల్లో కూడా సిరిసిల్ల జిల్లాలోని అప్పర్ మానేరు ముత్తడి దుంకింది. మిడ్ మానేరు, అప్పర్ మానేరు నింపడంతో ఎర్రటి ఎండల్లో కూడా వాగులు చెరువులను నింపి రైతులను కాపాడుకున్నం. సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లను వదిలి పెట్టకపోతే మంత్రి ఛాంబర్ ముందట ధర్నా చేస్తాం. ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని కేటీఆర్ హెచ్చరించారు.

కేసీఆర్ మీద కోపం ఉంటే రాజకీయంగా తలపడాలి కానీ రైతులను గోస పెట్టొద్దు. ఇప్పటికే 450 మంది రైతులను రేవంత్ రెడ్డి పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతుబంధును కూడా వేయడం లేదు. ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు నీళ్లు ఇచ్చే తెలివి లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయి.. నిధులేమో ఢిల్లీకి పోతున్నాయి.. నియామకాలు ఏమో గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడుకోవడానికి వెంటనే నీళ్లను విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఒక్క టీఎంసీ నీళ్లను మల్కపేట రిజర్వాయర్‌కు వదిలిపెట్టాలని కోరుతున్నాము. తాగునీటి అవసరాలకు మూడు టీఎంసీలు మాత్రమే కావాలి. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాదు. ఇంకా 13 టీఎంసీల నీళ్లు మిడ్ మానేరులో ఉంటాయి. రైతులకు నీళ్లు విడుదల చేయకపోతే అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తాం. రైతులు గుండె ధైర్యంతో ఉండి వ్యవసాయాన్ని కొనసాగించాలని కేటీఆర్ సూచించారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృప అందరిపై ఉండాలి.



-రు.1కోటితో దేవాలయ అభివృద్ధికి భూమి పూజ.

-వనపర్తిలో ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృపతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి తో పాటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి దేవాలయానికి రాగా మంగళ వాయిద్యాలతో వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అంతకుముందు రూ. 1కోటి నిధులతో దేవాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయంలో ముఖ్యమంత్రి కి ఆలయ అర్చకులు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రంతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. రూ.1 కోటితో అభివృద్ధి పనులు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని ఇంకా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒబేదుల్లా కొత్వాల్, సాయి చరణ్ రెడ్డి, శివసేనారెడ్డి, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టు రఘు మృతి బాధాకరం...

-జర్నలిస్టు రఘు కుటుంబానికి అండగా ఉంటాం...

-జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండాలి...

-జర్నలిస్టు రఘు చిత్రపటానికి నివాళులర్పించిన మందకృష్ణ మాదిగ...



అక్షర విజేత మునగాల

ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు జర్నలిస్టు పడిశాల రఘు మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పిఎస్ నాయకులు తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్న రఘు సమాజంలో మార్పునకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం నిస్వార్థంగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. రఘు కుటుంబానికి మాదిగ జర్నలిస్టు ఫోరం ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.

## ఎండిపోతున్న పంట పొలాలు ఆందోళనలో రైతులు

-సాగర్ జలాలను విడుదల చేసి కట్టలేరు ప్రాజెక్టు నింపాలి

-ఎండిపోతున్న పంటపొలాలను రక్షించాలి దీవెన వీరయ్య

అక్షర విజేత ఎర్రుపాలెం:



మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలో నీటి కొరతతో పైర్లు ఎండిపోతున్న పట్టించుకోని అధికారులు సత్వరం చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల పార్టీ కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కట్టలేరు ప్రాజెక్టును రైతులతో కలిసి పరిశీలించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్లేరు ప్రాజెక్టు ఆయికట్టు కింద సుమారు 6000 వేలఎకరాలు పలు పంట పైరులు సాగు చేస్తూ రైతులు జీవనం సాగిస్తున్నారని,కీలక దశలో నీళ్లు లేక పంట పొలాలు ఎండిపోతున్న ఇరిగేషన్ శాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు గర్హనీయమన్నారు. సకాలంలోనీటి విడుదల చేసి కాలవల్లో చెత్తాచెదారం పేరుకుపోయి అంతరాయం ఏర్పడుతుందని దాన్ని తొలగించి నీటి సామర్థ్యాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరికి ఐదో తారీఖున ఎర్రు పాలెం తాసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు సమస్యలపై ధర్నా నిర్వహించినట్లు వారు తెలిపారు. వెంటనేనీటిని అందించి రైతులను ఆదుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు,కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు,నల్లమోతు హనుమంతరావు,గామాస్ జోగయ్య, అనుమోలు కోటేశ్వరరావు,సగ్గుర్తి సంజీవరావు,కోట వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# బ్రేకింగ్ న్యూస్





-అదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.బి.ఐ ఎటిఎం చోరీ.

-షిఫ్ట్ కార్ లో వచ్చిన నలుగురు దొంగలు.

-ఏటిఎం లో సుమారు 30 లక్షల రూపాయలు, కార్ లో వచ్చిన దొంగలు.

-దొంగలకోసం బృందాలుగా ఏర్పడి గాలిస్తున్న పోలీసులు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రావిర్యాలలో ఎస్.బి.ఐ ఏటీఎంలో చోరి చేశారు. ముందుగా సిసీ కెమెరాలకు స్ప్రే కొట్టి, ఎమర్జెన్సీ సైరన్ మ్రోగకుండ సెన్సార్ వైర్లను దొంగలు కట్ చేశారు. కట్టర్, ఇనుపారాడ్ల సహాయంతో ఏటిఎంను బద్దలు కొట్టిన దొంగలు 4 నిమిషాల్లో ఏటిఎంలో నుండీ డబ్బును తీసుకొని షిఫ్ట్ కారులో పారిపోయిన దొంగలు, ఘటన స్థలానికి చేరుకొని ఏటిఎంను మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి, ఏసిపి రాజు పరిశీలించారు. ఆదిభట్ల పోలీసులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి కట్టర్ ఇనుపారాడ్ల సహాయంతో ఏటిఎంను బద్దలు కొట్టిన దొంగలు 4 నిమిషాల్లో ఏటిఎం బద్దలు కొట్టి సుమారు 30 లక్షల రూపాయలు తీసుకెళ్లినట్లు తెలిపారు. దుండగుల కోసం బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ధర్మసమాజ్ పార్టీ చిగురుమామిడి మండల కార్యవర్గం నియామకం



అక్షర విజేత: చిగురుమామిడి

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షునిగా సుందరగిరి గ్రామానికి చెందిన ఏనుగందుల అనిల్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్ తెలిపారు. ఆదివారం మండలంలోని సుందరగిరి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.మండల ఉపాధ్యక్షుడిగా ముదిమాణిక్యం గ్రామానికి చెందిన జేరిపోతుల అనిల్ ను ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శులుగా బోయిని శ్రీకాంత్, జిల్లెల్ల సురేష్, కార్యదర్శులుగా జేరిపోతుల వెంకటస్వామి,జిల్లెల నవీన్, కార్యదర్శిగా ఎనగందుల తిరుపతిలను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా పైసా రాజ్ కుమార్,గణేష్,కొంకట రమేష్,అందే సాగర్,కోల శ్రీనివాస్,బొట్ల సతీష్,గాదెపాక ప్రశాంత్, వంతడుపుల హరీష్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఏనుగందుల అనిల్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మండల బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడు, జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.మహాత్మ జ్యోతిరావు పూలే,సాహు మహారాజ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,కాన్షిరాముల పోరాటాన్ని కొనసాగిస్తానని తెలిపారు.మండలంలో పార్టీని క్షేత్రస్థాయిలో నిర్మించడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో ధర్మసమాజ్ పార్టీ పేదల రాజ్యాన్ని స్థాపించ బోతుందని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తాల్ల నరేష్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం నూకపెల్లి గ్రామంలో ఆదివారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలలో భాగంగా ఆదివారం రోజు హోమం,అమ్మవారిని జలావాశం,ధాన్య,పూల, ఫలావాశం తో వేద పండితులు పంచామృతాలతో అభిషేకం,అర్చన తదితర పూజలతో ఘనం గా ప్రతిష్టాపన చేశారు.మార్చి 1వ తేదీ శనివారం 3 వ తేది నుండి మూడవ తేదీ సోమవారం వరకు ప్రతిష్టాపన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.ఆలయ ఆవరణ లో ప్రతిష్టాపన ముగింపు కార్యక్రమం లో భాగంగా ప్రత్యేక పూజలు మరియు అన్నప్రసాదం కలదు,కావున భక్తులు






అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవలో పాత్రులు కా గలరని ఆలయా కమిటీ సభ్యులు కోరారు. ఆలయా కమిటీ సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు.





**-పేద ప్రజలకు అరటి పండ్ల పంపిణీ.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లా తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో స్వర్గీయ మాజీ శాసనసభ్యులు మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు "88"వ జయంతి ఉత్సవాలు ఘనంగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి తూర్కయాంజాల్ మున్సిపాలిటి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గంపా రామావు శర్మ అధ్యక్షతన ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంబహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు అభిషేక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తుర్కయాంజల్ మున్సిపాలిటి పరిధిలో బ్రాహ్మణ బందువుల వినియోగార్థం, అపర కార్యక్రమాల కొరకు భవన నిర్మాణార్థం అనువైన భూమిని కేటాయించమని కోరడంలో శాసన సభ్యులు అంగీకరించి సుముఖత వ్యక్త పరుస్తూ సానుకూలంగా స్పందించారు. ఒక బ్రాహ్మణ మహిళకు శ్రీవైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ తరుపున 6,000/- రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం పేద ప్రజలకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణులు సమాజంలో గౌరవమైన గుర్తింపు ఉన్న ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని బ్రాహ్మణుల సమస్యలపై ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మాజీ మున్సిపల్ కాన్సిలర్, తుర్క యాంజాల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, తెలంగాణా బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు పోచంపల్లి రమణా రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, రాష్ట్ర కోశాధికారి మంత్రి సునీల్, కానాల శ్యాంసుందర్ రావు, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గంపారామారావు శర్మ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ధనరాజ్ గౌడ్, ముత్యాల రాజశేఖర్ రావు, మాజీ కౌన్సిలర్లు కొషిగా ఐలయ్య, కాకుమాను సునీల్, కుంట గోపాల్ రెడ్డి, సామా భీమ్ రెడ్డి, మేతరి దర్శన్, ఇతర బ్రాహ్మణ బంధువులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుంది







**-ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్.**

**- కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని మారుమూల ప్రాంతాలైన గోవెన కుర్సిగూడ నాయకపుగూడా గ్రామాల్లో కాలినడకన దాదాపు 20 కి.మీ దూరం పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎఎస్పి**

**-పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా యువత కు వాలీబాల్ కిట్స్ మరియు టీ షర్ట్స్ పంపిణీ చేసిన ఎఎస్పీ**

**-యువత ప్రజలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అసాంఘిక శక్తులకు సహకరించవద్దని వెల్లడి**

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ ఐపీఎస్ ఆదివారం రోజు తిర్యాని మండలంలోని మారుమూల ప్రాంతాలైన గోవెన కుర్సిగూడ లింగగూడా నాయకపు గూడ గ్రామాలను సందర్శించారు గిరిజన ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లపుడూ అండగా ఉంటుందని వారి సంక్షేమమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఎఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ అన్నారు పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా యువత కు వాలీబాల్ కిట్లు టీ షర్ట్ లు పంపిణీ చేశారు అనారోగ్యంతో బాధపడుతున్న శంభురావు అనే బాలుని పరామర్శించి త్వరలో ట్రీట్మెంట్ అయ్యేవిధంగా పోలీస్ శాఖ తరపున చూస్తామని పేర్కొన్నారు అక్కడ ఉన్న చిన్న పిల్లలతో కాసేపు ముచ్చటించి బిస్కెట్స్ అందజేశారు ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ యువత మరియు ప్రజలు మావోయిస్ట్ ల ప్రలోభాలకు లోనూ కావద్దని, వారికి సహకరించవద్దని పేర్కొన్నారు అపరిచిత వ్యక్తుల మాయమాటలు నమ్మవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సహకరిస్తారని తెలియజేశారు ప్రజలకు ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వం పోలీసుల ద్వారా పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు యువత మావోయిస్ట్ లకు ఆకర్షితులు కావద్దని ఉన్నత చదువులు చదవాలని పేర్కొన్నారు యువత ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు విద్య తోనే అభివృద్ధి సాధ్యం అని పిల్లలు యువత ను వారి తల్లితండ్రులు ఉన్నత చదువులు చదివించాలి అని తెలిపారు విద్య వైద్యం గురించి సహకారం కోసం పోలీసులను ఎల్లప్పుడు ఆశ్రయించవచ్చని తమకు పోలీస్ శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు గ్రామం లో నిషేధిత గంజాయి సాగు ను పండించవద్దని అన్నారు అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రెబ్బెన సిఐ బుద్దె స్వామి తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పిల్లలకు విహారయాత్రతో మానసిక ఉల్లాసంతో పాటు విజ్ఞానం.





**-ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

విహారయాత్రలతో పిల్లలకు మానసిక ఉల్లాసంతో పాటు విజ్ఞానం లభిస్తుంది అని ప్రధానోపాధ్యాయురాలు స్వప్న తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ఆదివారం విహార యాత్రకు తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు విలాసలు, వినోదాలు అవసరమని ఎటువంటి వాటికీ అలవాటు పడొద్దు, ఎలాంటి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు నేర్పి తెలంగాణ రాష్టంలో చూడదగ్గ ప్రదేశాలు పాఠ్య పుస్తకాలలోనే కాకుండా నేరుగా చూపిస్తే పిల్లల మెదడు చురుగ్గా పనిచేసి తొందరగా నేర్చుకుంటారని, పిల్లలను ఎప్పుడు చదువు మీదనే కాకుండా ఇలాంటి విహార యాత్రకు వెళితే మనసు ప్రశాంతంగా ఉంటుందని తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వప్న, ఉపాధ్యాయురాలు శోభారాణి, సురేష్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ఆనందవ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యలపై మంత్రి పొంగులేటికి వినతి

**-ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి**

అక్షర విజేత తిరుమలాయపాలెం



తిరుమలాయపాలెం మండల సమస్యలపై మంత్రికి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నారై సెల్ కన్వీన ర్ యల్మరెడ్డి నరేందర్ రెడ్డి తిరుమలాయపాలెం మన తెలంగాణ విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఎన్నారై సెల్ కన్వీనర్ యల్మరెడ్డి నరేందర్ రెడ్డి ఆదివారం అమెరికాలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిని మరింతగా అభివృద్ధి చేయించాలని అదేవిధంగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలని మండలంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నాగరిక వికాస్ కేంద్రం ప్రారంభించిన తుమ్మల




అక్షర విజేత ఖమ్మం:ః

జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో హ్యూమన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్మించిన నాగరిక వికాస్ కేంద్రం ను ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ , మార్కెటింగ్ , చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న .జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ పేద ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతోపాటు ఈ కేంద్రం లో ఉచితంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ జమాఅతె ఇస్లామీ హింద్ ప్రారంభించిన నాగరికత వికాస కేంద్రం చాలా గొప్ప కార్య క్రమం , దీనివల్ల చాలామంది పేద ప్రజలకు , విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతేగాక జమాఅతె ఇస్లామీ హింద్ చేపట్టే అనేగా సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ సహాయ , సహకారాలు ఉంటాయని తెలి పా రు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ముహమ్మద్ ఇల్యాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, అబ్దుస్ సుబూర్, సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్,అబ్దుల్ ముజీబ్.అబ్దుల్ రాఫె, షేక్ ఇలియాస్, అబ్దుల్ రజాక్, గౌస్, ఫయాజ్, షేక్ మలిక్ ,రఫీ, నాసర్, గఫ్ఫార్, యమ్. పి.జె జిల్లా అధ్యక్షులు షక్ ఖాసిం కార్యకర్తలు, తదతరులు పాల్గున్నారు.

## చెత్త బుట్టలు, బ్లీచింగ్ పౌడర్ అందచేత



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలోని అన్ని మసీదులలో చెత్తబుట్టలు, బ్లీచింగ్ పౌడర్, చెత్త వేరు చేసే కవర్లను మున్సిపల్ కమిషనర్ ఎస్. అంజయ్య ఆదేశానుసారం ఆదివారం సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది మాట్లాడుతూ.. రంజాన్ నెల ప్రారంభం సందర్భంగా మసీదులలో నిర్వహించే ఇఫ్తార్లో ఏర్పడే చెత్తను సేకరించడం కోసం చెత్తబుట్టలను, కవర్లను, బ్లీచింగ్ పౌడర్ను అందించిట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఉన్నారు.


## ట్రైన్ ఢీకొని గుర్తు తెలియని మహిళ దుర్మరణం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫారం నెంబర్ 3పై ఆదివారం గుర్తు తెలియని మహిళ రైలు కిందపడి మృతి చెందినట్లు రైల్వే కానిస్టేబుల్ జీ. సురేశ్ గౌడ్ తెలిపారు. మృతురాలి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదన్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో ఉంచినట్లు తెలిపారు. మృతురాలి సమాచారం ఎవరికైనా తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు




**అక్షర విజేత ఖమ్మం:**

శనివారం రాత్రి నెలవంక కనిపించడంతో..పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమై..

ఆదివారం తెల్లవారున తొలి రోజా (ఉపవాసం) చేపట్టిన సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు. ఇది..శాంతి సామరస్యం, మానవతా విలువలు పరిఢవిల్లే మాసం.ఇది..కఠోర ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలతో దైవాన్ని ఆరాధించే సమయం. పవిత్ర ఖురాన్ సూక్తులను ఆచరించి ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాం.రామ సహాయం రఘురాం రెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు.

## సిద్ధార్థ కళాశాలలో నేషనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రధానోత్సవం.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

సిద్ధార్థ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఇబ్రహీంపట్నంలో నేషనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రధాన ఉత్సవం విజయవంతంగా జరుగుతుండగా, వివిధ కళాశాలల విద్యార్థులు స్పోర్ట్స్ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు.

ఇతర కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను చూపించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా అభిరుచి, శ్రద్ధ, అనుభవాన్ని మరింత ప్రోత్సహించాలనే సంకల్పాన్ని వెల్లడించారు.ప్రతి ఆటగాడు ప్రత్యేక శక్తిని కలిగి ఉండి, క్రీడలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, ఇతర రంగాలలో విజయానికి దోహదపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ సుబ్బారావు హెచ్.ఓ.డి లు, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ సతీష్, డాక్టర్ కృష్ణ అర్జునరావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బారాస పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జి మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**



ములుగు జిల్లా, వెంకటాపూర్ రామప్ప మండలం,నర్సాపూర్ గ్రామానికి చెందిన మాజీ మండల అధ్యక్షులు అబ్బ గోపాల్ రెడ్డి నానమ్మ అబ్బ రాజమ్మ నాలుగు రోజుల క్రితం మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతినీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి,బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు. బుచ్చన్న, ములుగు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పుర్రి స్వరూప, ఎట్టి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి జిల్లాలో రూ.879.80 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వివిధ అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం మరియు మండలములలో రూ. 40 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ. 510 కోట్లు, నూతన ఐటీ టవర్ భవన నిర్మాణానికి 22 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రూ. 47.50 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు, 30 పడకల ఆస్పత్రి భావనము (పెబ్బేర్) నిర్మాణపు పనులకు రూ. 11.20 కోట్లు, శ్రీరంగాపూర్ ఆలయానికి పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు 1.5 కోట్లు, రూ. 35 కోట్ల వ్యయంతో సి.ఆర్.ఆర్. రోడ్ల పనులు, వనపర్తి నియోజకవర్గంలో గిరిజన ఆవాసాల అభివృద్ధి పనులకు రూ. 12.60 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్య మంత్రి శంకుస్థాపనలు చేశారు. దీనితోపాటు కాసిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సమగ్ర సర్వే పనులకు కూడా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, జిల్లా ఇన్చార్జి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి శాసన సభ్యులు తుడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, వివిధ శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తదితరులు పాల్గొన్నారు.



# రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న వర్ధంతి సభలు జరపండి న్యూడెమోక్రసి

**-బచ్చోడులో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ లో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్**

**అక్షర విజేత ఖమ్మం :**

ప్రతిఘటన పోరాట యోధుడు అలుపెరుగని విప్లవ వీరుడు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అమరుడు రాయల సుభాష్ చంద్రబోస్ ఏడవ వర్ధంతి సభలు జరపాలని పార్టీ నాయకత్వానికి పిలుపునిస్తున్న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ ఈరోజు తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో మండల కమిటీ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ జరిగింది ఈ జనరల్ బాడీకి పార్టీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అధ్యక్షతన జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ హాజరై మాట్లాడుతూ భూమి బుక్తి ఈ దేశ విముక్తి పోరాటంలో అలుపెరగని ఉద్యమం చేసి అనేక లక్షల ఎకరాల పోటు భూములను కొట్టించిన మహావీరుడు రాయల సుభాష్ చంద్రబోస్ తన సుదీర్ఘకాలం పాటు 48 సంవత్సరాల అజ్ఞాత జీవితం గడిపిన వ్యక్తి తన కుటుంబమే పార్టీగా నమ్మిన సిద్ధాంతం కొరకు కడవరకు నిలబడిన వ్యక్తి కామ్రేడ్ రవన్న పార్టీలో ఎన్ని ఆంతరంగిక పోరాటాలు జరిగిన ఒకే తాటిపై నిలబడి పార్టీని నడిపించడంలో తను క్రియాశీలకంగా పని చేశాడని చీలికలకు పేలికలకు దారి ఇవ్వకుండా ప్రజాయుద్ధ పంథా మార్గంలోనే పార్టీని నడిపించాడని అట్లాంటి వీరుడు చనిపోయి నేటికీ ఏడు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర



కమిటీ ఆధ్వర్యంలో మార్చి 11 తారీఖు నాడు ఖమ్మం భక్త రామదాసు కలక్షేత్రంలో వర్ధంతి సభ జరుగుతుందని ఈ వర్ధంతి సభను జయప్రదం కోరుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆయన వర్ధంతి సభలు గ్రామ గ్రామాన సభలు జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే సుబహాన్ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి పోలే పొంగు నాగయ్య,పెర%శీ% వెంకటేశ్వర్లు,బ్రహ్మచారి, శ్రీకాంత్,మల్సూర్, షబ్బీర్,నగేష్,విజయ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హాస్టల్ డే వేడుకలు





**అక్షర విజేత ఖమ్మం:**

ఖమ్మం నగరం లోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహం (ఎ) నందు ఆదివారం హాస్టల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వసతి గృహ సంక్షేమ అధికారిని నెల్లూరి విజయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...... ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు హాస్టళ్ళ ద్వారా అనేక సదుపాయాలు ఇస్తుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి పరీక్షలు లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. హాస్టల్ డే వేడుకను ఘనంగా నిర్వహించిన హాస్టల్ సిబ్బందిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోజిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, ఇన్చార్జి ఎస్ డబ్ల్యూ ఓ అబ్దుల్ రావుఫ్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు,ఉద్యోగ సంగం నాయకులు, మన్మధరావు, సుధాకర్,వసతి గృహ సంక్షేమ అధికారిణి జి.వరలక్ష్మి , టీ.స్టాలిన్, మల్లరెడ్డి, వసతి గృహ సిబ్బంది, తల్లి దండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ఖమ్మం వైరా రోడ్లో బి టి ఎస్ ట్రైన్ రెస్టారెంట్ ప్రారంభం





**అక్షర విజేత ఖమ్మం:**

వైరా రోడ్డు బాబురావు పెట్రోల్ బంక్ ఎదురుగా బి .టీ .స్ ట్రెయిన్ రెస్టారెంట్ ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. నాయకులు సాధు రమేష్ రెడ్డి , మిక్కిలినేని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బూర నర్సయ్యకు శుభాకాంక్షలు తెలిపిన ఇబ్రహీంపట్నం బీజేపీ నేతలు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ జన్మదినం సందర్భంగా నర్సయ్య గౌడ్ ని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి బిజెపి నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, ఖడ్గాని బహుమతిగా ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోరెడ్డి నర్సింహారెడ్డి, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గోదల శేఖర్ రెడ్డి, రాయపోల్ గ్రామ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గంగనమోని సత్యనారాయణ, కానుగుల సత్యనారాయణ మేకల సత్యనారాయణ, కసరమాని నవీన్, బూతు అధ్యక్షులు అర్జున్, ఇబ్రహీం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సైక్లింగ్ తో శారీరక దృఢత్వం పెంపొందుతుంది

# సైక్లింగ్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్




**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

సైక్లింగ్ తో శారీరక దృఢత్వం పెంపొందుతుందని సైక్లింగ్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. కాగా, ఈ పోటీలకు సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుబాదం ప్రవీణ్ ముఖ్యతిథిగా హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బాదం ప్రవీణ్ మాట్లాడుతూ, హైదరాబాద్ లో సైక్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు జరుగను న్నాయని తెలిపారు. అందులో భాగంగా ఆదివారం ములుగులో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. జిల్లా నుంచి మొత్తం 50 మంది క్రీడాకారులు ఈ పోటిల్లో పాల్గొన్నారని, అందులో రాష్ట్ర స్థాయి పోటీలకు 24 మంది క్రీడాకారులను ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొనే క్రీడాకారులు ఎవరైనా ములుగు జిల్లా కు అవార్డు తీసుకొస్తే వారికి తన సొంత డబ్బులతో సైక్లి%శీ% గ్ పోటీలో పాల్గొనే సైకిల్ బహుమతి గా ఇస్తానని బాదం ప్రవీణ్ అన్నారు.ఈ అవకాశంను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ సెక్రటరీ పోరిక అసిలాల్, కే లో ఇండియా సైక్లింగ్ కోచ్ శ్రీరామ్ నాయక్, డిస్టిక్ అసోసియేషన్ మెంబర్ మోహన్ లాల్, సిహెచ్ ఆనంద్ లు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



# పదేళ్ల సన్నాసుల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదు

**- సంస్కారహీనంగా కేటీఆర్, హరీష్**

**-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి బహిరంగ సభలోఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. మాట్లాడుతూ పదేళ్లు పాలించి ప్రజా సమస్యలను పరిష్కరించ లేకపోయిన సన్యాసి కేసిఆర్ ప్రజల్లోకి టిఆర్ఎస్ నేతలు వస్తే నిలదీయండి కేటీఆర్, హరీష్ సంస్కారహీనంగా మాట్లాడుతున్నారు మార్చి 31 లోగా రైతు భరోసా జమ పూర్తి చేస్తాం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి లోగా స్వయం ఉపాధి పథకాలకు 6,000 కోట్లు తెలంగాణ రైజింగ్ ను కెసిఆర్ కుటుంబం అడ్డుకోలేదు వనపర్తి సభలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ ప్రజా సమస్యలను పరిష్కరించలేని సన్యాసి అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. వనపర్తి లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన అనంతరం జరిగిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గడిని దాటి బయటికి రాలేని కెసిఆర్ తో పాటు కేటీఆర్, హరీష్ లు తమ ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రిని, మంత్రులను పాలన చేతకాని సన్నాసులు అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్న వాళ్లు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించటం మానుకోవాలని హెచ్చరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బి ఆర్ఎస్ నేతలను గ్రామాలకు వస్తే ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు ఆనాడు మీ పాలనలో ఎందుకు చేయలేదని బి ఆర్ఎస్ నాయకులను ప్రశ్నించాలని ప్రజలను కోరారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను సాగిస్తుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. గడి నుంచి ఏనాడు బయటికి రాని పెద్దమనిషి తో పాటు కేటీఆర్ హరీష్ లు సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడడం బాధాకరమన్నారు. పదేళ్లపాటు దోచుకోవడానికి అలవాటు పడిన బిఆర్ఎస్ నేతలు, తాము అభివృద్ధి చేస్తుంటే జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. పదేళ్లు పాలించిన మీరు దళితులకు మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వలేకపోయారు, లక్ష రూపాయల రుణమాఫీ ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు.

**మార్చి 31 లోగా రైతు భరోసా జమ....**

గత బిఆర్ఎస్ పాలకులు రైతు బంధు పేరిట మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. అప్పటి ప్రభుత్వం ఒక సీజన్లో రైతుబంధు ఎగవేసిన తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 7,660 కోట్ల రైతుబంధును జమ చేసిందన్నారు. అప్పటి ప్రభుత్వం సీజన్ కు ఎకరాకు 5,000 ఇస్తే తమ ప్రభుత్వం ఎకరాకు 6,000 చొప్పున సంవత్సరానికి రెండు పంటలకు అదనంగా 2,000 కలిపి 12,000 చెల్లిస్తుంది అని తెలిపారు. ఇప్పటికే రెండో విడత రైతు భరోసాను ప్రారంభించామని 9,660 కోట్ల రైతు భరోసా నిధులను మార్చి 31 లోగా జమ చేస్తామని తెలిపారు. దళిత కు మూడు ఎకరాల భూమి ఇస్తామన్న ఆ సన్యాసి మాట తప్పడమే కాకుండా దళితులను మోసం చేశారన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం కోసంఆరోగ్యశ్రీని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందనిఅన్నారు. గృహ జ్యోతి కింద గ్యాస్ సిలిండర్ రూ .5,00 లకె ఇస్తున్నామని ఇందుకు సంబంధించి పౌరసరఫరాల శాఖకు 4,440 కోట్లను ఇప్పటికే చెల్లించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కోతలు ఉంటాయని బి ఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేశారని, గత 15 సంవత్సరాలలో ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుతం 16 వేల మెగావాట్ల డిమాండ్ ఉన్నప్పటికీ రెప్పపాటు కూడా కరెంటు సరఫరాలో ఒక్క క్షణం ట్రిప్ కాకుండా నాణ్యమైన విద్యుత్ ని ఇస్తున్నామన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కోసం 14,870 కోట్ల ను డిస్కంకు రైతుల పక్షాన ప్రభుత్వం డబ్బులు చెల్లించిందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల కోసం 200 యూనిట్లను ఉచితంగా ఇస్తున్నామని, ఇందుకుగాను ప్రభుత్వం డిస్కంకు 1,689 కోట్లను చెల్లించిందన్నారు. రైతులు వేసిన పంటలు పకృతి వైపరీత్యాలతో దెబ్బతింటే రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఇన్సూరెన్స్ రైతుల తరఫున 1,514 కోట్లు కట్టామన్నారు. సన్న రకాలకు 500 రూపాయలు బోనస్ చొప్పున చెల్లిస్తున్నామని, ఇందుకు గాను 1,804



కోట్లు రైతులకు చెల్లించామన్నారు. గత 10 ఏళ్ల బి ఆర్ఎస్ పాలనలో రెసిడెన్షియల్ స్కూల్ లకు కాస్మెటిక్స్ డైట్ చార్జీలను ఒక్క రూపాయి ఇవ్వలేదని, తమ ప్రభుత్వం పెద్ద మనసుతో 40 శాతం పెంచిందన్నారు. ఆనాటి ప్రభుత్వంలో ఉన్న సన్నాసులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. రెసిడెన్షియల్ స్కూల్ కు సంబంధించి ఏ ఒక్క భవనం నిర్మించలేదని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 60 ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసి ఒక్కొక్క స్కూల్కు రూ. 2,00 కోట్లను మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని, ఇది తమ ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం నిత్యం 18 గంటల పాటు పనిచేసి సంపాదించిన ప్రతి పైసాను ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఖర్చు చేస్తుందన్నారు

**వనపర్తి నుంచే కొత్త పథకం ప్రారంభం.**

వనపర్తి నియోజకవర్గం అత్యంత రాజకీయ చైతన్యవంతమైన ప్రాంతమని, ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభిస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పాలన చేసి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి నిధులు కేటాయించలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి ఇందిరమ్మ ప్రభుత్వాలు అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేసిందని, కార్పొరేషన్లకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించేది అని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మాత్రం నాటి ప్రభుత్వం కార్పొరేషన్ లకు ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు తర్వాత తమ కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్లకు 6,000 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ గ్రూపులకు ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల లోగా 6,000 కోట్లను పంపిణీ చేస్తామని తెలిపారు. వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2,200 జరిగిందన్నారు.విద్యార్థి దశ నుంచి ఇక్కడి ప్రజల కష్ట సుఖాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టారు అన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన దళితులు మైనార్టీ బీసీల గురించి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచించ లేదన్నారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల భారం వేసినప్పటికిని, తమ ప్రభుత్వం ఏమాత్రం అధైర్య పడకుండా కార్యక్రమాలను కొనసాగిస్తుందని, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు లిఖించదగిందన్నారు రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడం జరిగిందని, ఇందుకుగాను 22,000 కోట్లను మూడు నెలల్లో వేసిన చరిత్ర తమ ప్రభుత్వాన్ని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరిట ప్రజలను మోసం చేసిందని , తమ ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి 7 వేలఇళ్లను మంజూరు చేసి, మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇండ్లను నిర్మించడం కోసం ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసామన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం దావూస్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1,80,000 కోట్ల అగ్రిమెంట్లను చేసుకుని వచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధిని కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఎన్ని కుట్రలు చేసినా ఏ మాత్రం అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

## మిర్చి పంటను మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి.




**-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా డిమాండ్.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, ములుగు మండలంలోని, కాసిందేవిపేట, దేవగిరిపట్నం ఆయా గ్రామాల్లో ఎండుమిర్చి కల్లాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పిఎండి అంజాద్ భాషా పాల్గొని మాట్లాడుతూ, ములుగు జిల్లాలోని సుమారు 25 వేల ఎకరాలలో మిర్చి పంట సాగు అవుతుందన్నారు. మిర్చి పంట ఎకరానికి సాగు చేయడానికి సుమారు రెండు లక్షల పెట్టుబడి అవుతుందని అన్నారు. మిర్చి పంటకు అనేక తెగులు సోకి పెట్టుబడి రాక గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు. కావున కేంద్రంలో ఉన్నటు వంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్ర లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం మిర్చి పంటకు పెంటాకు 25 వేలు ధర చొప్పున కొనుగోలు చేసి రైతాంగమును ఆదుకోవాలని డిమాండ్ చేసినారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా రైతాంగమును సమీకరించి ఆందోళన పోరాటాలను కుదురుతం చేస్తామని ప్రభుత్వం హెచ్చరించారు. రైతు సంఘం బృందంలో రైతు నాయకులు తోట భాస్కర్, తోట నరసింహారావు. గొర్రెకుంట శ్రీకాంత్, కట్ల నరేష్. ప్రభాకర్, మహేందర్, మల్లేష్ మొండయ్య, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలల్లో పాల్గొనినూతన వధూవరులను ఆశీర్వదించిన బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్



అక్షర విజేత, తాండూర్

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఆత్మీయ సన్నిహితుల గౌరవ ఆహ్వానం మేరకు. ఆదివారం బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ %డ% కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ పలు శుభ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి ఆతిథ్యం అందుకున్నారు ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖులు బంధుమిత్రులు పాల్గొన్నారు

## యువత శక్తిని నిర్వీర్య పరుస్తున్న పాలకుల విధానాలు ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్




అక్షర విజేత ములుగు ప్రతినిధి:

దేశ అభివృద్ధికి వెన్నెముక అయినా యువత శక్తిని పాలకుల విధానాలు నిర్వీర్య పరుస్తున్నాయని ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ అన్నారు. అండర్ బ్రిడ్జి వద్ద గల ఓంకార్ భవన్,వరంగల్ లో ఏఐఎఫ్ డి వై రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి అధ్యక్షతన జరిగినది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వనం సుధాకర్ మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచినప్పటికీ సుదీర్ఘంగా పరిపాలించిన కాంగ్రెస్ పాలన 10 సంవత్సరాల పరిపాలన చేసిన బిజెపి పాలన తమ స్వార్థ ప్రయోజనాల కోసం, దేశాన్ని రాష్ట్రాలను పరిపాలిస్తూ దేశ రాష్ట్రాల అభివృద్ధికి వెన్నెముక అయిన యువత శక్తిని నిర్వీర్య పరిచే మతోన్మాద ఆర్థిక విదేశీ విష సంస్కృతి లాంటి అనేక విధానాలను అవలంబిస్తు న్నాయని ఆరోపించారు. యువత పూర్తిగా ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న మద్యపానం ధూమపానాలతో పాటు అంతర్గతంగా బలపడుతున్న డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడే విధంగా నేటి పాలకుల విధానాలలో స్పష్టం కానోస్తుందని ఆరోపించారు. పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే ప్రభుత్వాలు యువజన రంగాల అభివృద్ధిలో ఎలాంటి సమగ్రమైన విధానాన్ని రూపొందిస్తలేదని నేటి యువత ప్రభుత్వాల తప్పుడు విధానాలపై బలమైన యువజన ఉద్యమ నిర్మాణంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాల పేరుతో బిజెపి ప్రభుత్వం లక్ష ఉద్యోగాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసాలు చేసినప్పటికీ వారి మోసాలకు ప్రత్యామ్నాయంగా నేను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగ సమస్య యువజన సమస్య పరిష్కరిస్తాదని అధికారంలో తీసుకొస్తే గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ పాలన ఉందని దీనివలన యువజన అభివృద్ధికి ఎలాంటి ఉపకారం లేదని అన్నారు. ఉద్యోగాల భర్తీ,నిరుద్యోగ భృతి, గ్రామీణ నిరుద్యోగులకు సాగుభూమి పంపిణీ, ఉపాధి అవకాశాల కోసం ఏఐఎఫ్ డివై భవిష్యత్తు కార్యచరణను ఈ సమావేశం ప్రకటించిందని తెలియజేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిరుద్యోగ,యువజన వ్యతిరేకంగా విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల ముందు నిరసన తెలిపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలు ఇవ్వాలని సమావేశం తీర్మానించినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర నాయకులు మంద రవి, నీల రవీందర్, డి. మధు సూదన్, జక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# కమ్మ మహాజన సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

అక్షర విజేత ఖమ్మం:

స్వర్ణ భారతి కమ్మ వారి కళ్యాణ మండపం లో కమ్మ మహాజన సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్న ముఖ్య నాయకులు.














# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో మేడ్చల్, నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్





అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో

మేడ్చల్ నియోజకవర్గం లోని పోచారం మున్సిపాలిటీ కాచివాన్ సింగారం ఆల్ప క్రికెట్ గ్రౌండ్ లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్ర నాయక్ ఆహ్వానం మేరకు క్రికెట్ టోర్నమెంట్లో పలువురు గా ముఖ్యఅతిథిగా వచ్చి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అధ్యక్షులు తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్ లు పాల్గొన్నారు. వి టోర్నమెంట్లో గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులు ప్రధానం చేస్తారు.

## ఇంకేం అడుగుతాం



డాక్టర్ అట్టెం దత్తయ్య ఢిల్లీ విశ్వవిద్యాలయంలో తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్. బి.సి వాద కవిత్వం, సారాంశం అనే పేర్లతో పరిశోధనాత్మక వ్యాస సంపుటాలు వెలువరించాడు. కవిత్వం అరుదుగా రాస్తుంటారు. ఈ మధ్యకాలంలో వారు రాసిన 'నన్నేమి అడగకండి' కవితను పరిశీలిద్దాం.ఈ కవిత చదవగానే నాకు మనోవిజ్ఞాన శాస్త్రంలో చదువుకున్న 'రక్షణ తంత్రాలు' గుర్తొచ్చాయి. రెండు అవకాశాలు ఉన్నచోట ఎంపిక విషయంలో ఎంతో సంఘర్షణ ఉంటుంది. మంచి ఉద్యోగం, దూరాభారం మొదటిది. మామూలు ఉద్యోగం, దగ్గరగా పనిచేయటం రెండవది. ఈ కవి రాసిన కవిత మొదటి అంశానికి సంబంధించింది. కవి ఢిల్లీలో ఉద్యోగం చేస్తూ అనుభవిస్తున్న జీవన విధానాన్ని దృష్టిలో ఉంచుకొని రాసిన కవిత ఇది.ఎత్తుగడ అక్కడ జీవనస్థితి గతులు యంత్రం మీద ఆధారపడి ఉన్నాయన్న విషయాన్ని తెలియజేస్తుంది. ఉద్యోగరీత్యా అక్కడ బతుకుదాం అని వెళ్ళిన మనిషి ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా కూర్చితేనే ఆ కవిత మంచి నిర్మాణాన్ని పొందుతుంది. ఈ కవి తన అనుభవాలను ఒక్కొక్కటిగా చెప్పుకుంటూ మంచి నిర్మాణాన్ని సాధించాడు.సహజసిద్ధమైన కవిత రాయడానికి శిల్పం కోసం ప్రత్యేకించి శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం లేదని అది ధారలాగా వస్తుందని చెప్పే కవిత ఇది.కవిత అన్వయంలో 'ఇల్లు, త్రాగునీరు, గాలి, తిండి కాంతి, బట్టలు' లాంటి నిత్యావసర వస్తువుల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీసుకొచ్చాడు. ఇవన్నీ అంత సహజంగా ఒదిగిపోవడానికి కారణం తన లోపల పేరుకుపోయిన అక్కడి జీవన విధానంలోని సంఘర్షణే కారణం.కవి దూరం నుంచి చూసి రాసిన జీవితం రకరకాల పార్శ్వాలను చూపిస్తుంది. అందులో కృత్రిమత చోటుచేసుకుని కవిత అంతా ఎబ్బెట్టుగా ఉంటుంది. కవి అనుభవిస్తున్న జీవితంలో నుంచి రాసిన కవిత సహజత్వాన్ని కూడగట్టుకుని ప్రతీకల్లో ఎక్కడ అతిశయోక్తి చోటు చేసుకోదు. ఇది అనుభవం నుంచి వచ్చిన మేలి రకం కవిత.కవి ఇంకో పార్శ్వంలో మనుషులు దగ్గరగా లేని తనాన్ని గుర్తుచేశాడు. దూరంగా ఉన్నప్పుడు ఆత్మీయ మనిషో, మన ప్రాంతపు మనిషో ఎవరైనా కలిస్తే ఎంత సంతోషంగా ఉంటుందో చెప్పలేం. మనుషులను కలిసి వారితో మాట్లాడితేనే ఇంట్లోకి కాంతి వస్తుందని, మాట్లాడే మిత్రుడు ఎంతో అవసరమని అక్కడి లేమిని కవిత వాక్యాల్లోకి పట్టుకొచ్చాడు.ఈ కవిత ద్వారా జీవితానికి సంబంధించిన తత్వాన్ని బోధిస్తున్నాడు ఈ కవి. అందుకే తనను బాగున్నావా? అని అడగొద్దు అంటున్నాడు. ఎప్పుడూ కాలుష్యమయమై ఇబ్బంది పెట్టే ఢిల్లీ నగరంలో ఉంటున్నాను కాబట్టి నన్నేమీ అడగకండి అని అంటున్నాడు. ముగింపులో చెప్పిన 'నేను ఢిల్లీలో ఉంటున్నాను' అనే వాక్యంలోనే పైన చెప్పిన సంగతులన్నీ ధ్వనిస్తున్నాయి. ఇది బలమైన ముగింపునిచ్చే వాక్యం. ఇందులో ఎలాంటి అలంకారం వాడకున్నా కవి అంతరంగాన్ని తెలుపుతుంది ఈ ఒక్క ముగింపు వాక్యం చాలు కవిత ఎలా ఉందో చెప్పడానికి.





# విద్యార్థులు అన్ని రంగాల్లో ఆసక్తి పెంచుకోవాలి..





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

విద్యార్థులు చదువులతోపాటు అన్ని రంగాల్లోనూ ఆసక్తి పెంచుకోవాలని సూర్యాపేట మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో జరిగిన సైన్స్ ఫెయిర్ (జయ సృష్టి 2025) లో ఆయన పాల్గొని మాట్లాడారు. సైన్స్ ఫెయిర్ తో విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత మేధోశక్తి వెలుగులోకి వస్తుందన్నారు. విద్యార్థుల ఆసక్తిని గమనించి ఆ దిశగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే బొమ్మల కొలువు, భయకంపితులను చేసిన డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్, పిఎస్ఎల్వీసి-33,37 నమూనాలు, నానోట్యూబ్ నమూనా ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్డ్ బైరిమోట్ మరియు ఫుడ్కోర్టు, స్పేసూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెడికల్ క్యాంప్లో తల్లి దండ్రులు తమ పరీక్షలు చేయించుకొని తమ పిల్లల్ని డాక్టర్లుగా చూసి ఎంతో ఆనందించారు. ఈ



ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక, రసాయన, సాంఘీక శాస్త్ర మరియు జీవశాస్త్రాలలోని విషయాల అనువర్తనాలను సులువుగా అర్థం అయ్యేలా తమ ప్రయోగాలతో వివరించారు. అతిథులుగా సూర్యాపేట సెక్టోరియల్ అధికారి జనార్ధన్ . సమాజంలోని సమస్యలను



కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. జయ సృష్టిని ప్రతి సంవత్సరం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జయవేణుగోపాల్ , డైరెక్టర్లు జెల్లా. పద్మ, బింగి. జ్యోతి , విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ లో ఉచిత చికెన్ పకోడీ అండ్ ఎగ్గ్ మేళ నిర్వహించిన రాంరెడ్డి చికెన్ యాజమాన్యం




**-చికెన్ తింటే బర్డ్ ఫ్లూ రాదు**
**-కంపెనీ ఏజీఎం జ్ఞాన శేఖర్.**

అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరోచీ

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల పరిధిలోని ఏదులాబాద్ రోడ్డు లో రాంరెడ్డి చికెన్ యాజమాన్యం ఉచిత చికెన్ పకోడీ అండ్ ఎగ్గ్ మేళ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అబ్బాస్ ఆధ్వర్యంలో జ్ఞాన శేఖర్ ఏజీఎం స్వామి తెలంగాణ మార్కెటింగ్ హెడ్ ప్రారంభించి, ఘట్కేసర్ ప్రజలకు 200 గ్రాముల చికెన్ ఒక గుడ్డు ఇవ్వడం జరిగింది. అబ్బాస్ మాట్లాడుతూ.. 350 కిలోల చికెన్ 2000 గుడ్లు పంచి పెట్టమని తెలిపారు. ఈ






సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ..చికెన్ పై వస్తున్న అపోహాలు పోవాలని, అలాంటి అసత్యాలు నమ్మకండి అంటూ.. వాటిపై అవగాహన కల్పించేందుకు ఈ చికెన్ ఫ్రై మేళా నిర్మించమని, తెలిపారు.ఈ కార్యక్రమంలో చైతన్య కుమార్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.